విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 1, మే 2024

ఎల్లయ్యను పరామర్శించిన బీసీ రాజారెడ్డి

విశాలాంధ్ర – బనగానపల్లె: పట్టణానికి చెందిన టీడీపీ కార్యకర్త ఈసారి ఎల్లయ్యను మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పరామర్శించారు. ఎల్లయ్య రెండు రోజుల క్రితం గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న బీసీ రాజారెడ్డి ఇంటి వద్దకు వెళ్లి ఎల్లయ్యను పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని కొండపేటకు చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త కార్పెంటర్ జాకీర్ గుండెపోటుతో మృతి చెందాడు అన్న విషయం తెలుసుకొని భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ప్రతి ఒక్కరికి సమచిత స్థానం కల్పిస్తాం

విశాలాంధ్ర–అవుకు: పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తాము అని బనగానపల్లి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. మండలంలోని చెర్లోపల్లి గ్రామానికి చెందిన 15 కుటుంబాలు బీసీ జనార్దన్ రెడ్డి, బివి పక్క రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.చెర్లోపల్లి గ్రామానికి చెందిన చాకలి పెద్దయ్య, చాకలి వీరభద్రుడు, చాకలి హుస్సేని, చాకలి పెద్దిరాజు, బోయ పెద్దిరాజు, బోయ సురేంద్ర, బోయ కంభగిరి, సలీం,డ్రైవర్ బాష, సురేష్, కిరణ్ తదితర 15 కుటుంబాలు టీడీపీలో చేరారు. పార్టీలోచేరిన నాయకులు మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టాలి అంటే అది బీసీ జనార్దన్ రెడ్డి తోనే సాధ్యమని వైసిపిని వీడి టీడీపీలో చేరడం జరిగింది అని తెలిపారు. వచ్చే ఎన్నికలలో తప్పకుండా బీసీ జనార్దన్ రెడ్డి ని గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి విజయం కోసం ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ నియోజకవర్గ టీడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ గెలుపు కోసం కేంద్ర కాటన్ బోర్డు మాజీ సభ్యులు, తాలూకా టిడిపి నాయకులు సిపి శ్రీనివాస్ రెడ్డి (వాసు) ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు మంగళవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. గంగమ్మ దేవాలయం వీధి, ఆశ్రమం వీధి, అమ్మవారి శాల వీధి మరియు పద్మనాభ వీధులలో ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ సార్వత్రిక ఎన్నికల్లో భూమా అఖిల ప్రియని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్వి ప్రసాద్ రెడ్డి, బద్రి సుధాకర్ రెడ్డి, గుండా మణి, రామాచారి, నాగేంద్ర, మనోహర్ ఆచారి, హర్ష టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పనిచేసే నాయకుడికి పట్టం కట్టండి

విశాలాంధ్ర–అవుకు: పనిచేసే నాయకుడికి పట్టం కట్టాలని వైసీపీ ముఖ్య నాయకుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి అన్నారు. కొండమీది గ్రామాలైన జూనూతల గ్రామంలో చల్లా విగ్నేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు గ్రామ వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. చల్లా విగ్నేశ్వర్ రెడ్డి వైసిపి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండమీద గ్రామాల ప్రజలు చల్లా కుటుంబానికి ఎంతో ఆత్మీయులని వారికి ఎలాంటి సమస్య వచ్చినా చల్లా కుటుంబం ముందు ఉంటుందని అన్నారు. వైసిపి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని అన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయం, వైయస్సార్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాల నిర్మించి గ్రామ పరిపాలన వ్యవస్థను ప్రజల వద్దకు తీసుకు వచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనూతల మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, సూర్య ప్రకాశ్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, మండ్ల ప్రభాకర్, నాగ శేషు వైసిపి నాయకులు, కార్యకర్తలు, చల్లా అభిమానులు పాల్గొన్నారు.

హోం ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి



విశాలాంధ్ర – నంద్యాల : సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో వృద్ధులకు, దివ్యాంగులకు కల్పించిన హోం ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్, డా. కె.శ్రీనివాసులు మైక్రో అబ్జర్వర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో హోమ్ ఓటింగ్ ప్రక్రియపై మైక్రో అబ్జర్వర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో సుమారు 15,509 విభిన్న ప్రతిభావంతులు, 5 వేల మంది 85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్లు ఉన్నారని... ఇంటి వద్దనే ఓటు వేసే హక్కును ఎన్నికల కమిషన్ కల్పించిన నేపథ్యంలో హోం ఓటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తిచేసేందుకు 45 మంది మైక్రో అబ్జర్వర్లను నియోజకవర్గాలకు కేటాయించామన్నారు. హోం ఓటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఓటింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్రకుమార్, సూక్ష్మ పరిశీలకులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థి శిల్పాను గెలిపించండి

విశాలాంధ్ర – ఆత్మకూరు టౌన్ఆ ఈ ఎన్నికలలో అమూల్యమైన 2 ఓట్లను ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, వేయించి శిల్పా చక్రపాణి రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టణం లోని 13 వ వార్డులో ప్రచారం చేపట్టిన శిల్పా భాగ్య లక్ష్మి, మున్సిపల్ చైర్మన్ ఆసియా మారుఫ్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్, టౌన్ ప్రెసిడెంట్ సయ్యద్ మీర్, మోమిన్ మునీర్ భాష వార్డ్ ఇంఛార్జిలు, బూత్ ఇంచార్జీలు, వార్డ్ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడుగంటిన భూగర్భ జలాలు

- నీరు లేక ఎండిన పంటలు
- పనిచేయని వ్యవసాయ బోర్లు
- నష్టాలను మూట కట్టుకుంటున్న రైతన్నలు

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల: గతేడాది తీవ్ర వర్షాభావం వెంటాడడంతో వ్యవసాయ బోర్లు భావుర్మంటున్నాయి. రోజురోజుకు భూగర్భ జలాలు అడుగంటుతుండడంతో వ్యవసాయబోర్లు వెలవెల బోతున్నాయి. రెండు మూడు నెలల కిందట సమృద్ధిగా నీరు ఉన్న బోరు బావులు కింద కొందరు రైతులు వరి, మొక్కజొన్న, మినుము పంటలను సాగు చేశారు. సాగు చేసిన కొన్నాళ్లకే బోరు బావులు ఎండిపోవడంతో రైతన్నలు ఆశలు ఆవిరి అయ్యాయి. లక్షలాది రూపాయల పెట్టుబడితో సాగు చేసిన పంటలు తమ కళ్ళ ఎదుటనే ఎండిపోవడంతో ఆవేదన చెందుతున్నారు. మండలంలోని అబ్దుల్లాపురం గ్రామంలో బోరు బావులు కింద సాగు చేసిన పంటలు ఎండిపోవడంతో రైతన్నలు నష్టాలను మూట కట్టుకున్నారు. గ్రామానికి చెందిన నారాయణరెడ్డి 3 బోరు బావులు కింద పది ఎకరాలు వరి, 5 ఎకరాలు మొక్కజొన్న పంటను సాగు చేశారు. పంటకాలం రెండు నెలలు చేరుకున్న దశలో జలం లేకబోరు బావులు పనిచేయలేదు. దీంతో మొక్కజొన్న వరి రెండు పంటలు ఎండిపో వడంతో జీవాలకు వదిలే శాడు. గ్రామ పరిధిలో పంటలు సాగు చేసి పలువురు రైతులు బోర్ల లో నీరులేక మధ్యలోనే పంటలను వదిలేసినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా భూగర్భ జిల్లాలు అడుగంటడంతో దుస్థితి ఏర్పడింది.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర–పాణ్యం : సీపీఐ(ఎం) పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి గౌస్ దేశాయ్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని పాణ్యం మండలంలోని తమనాలపల్లి, సుగాలి మెట్ట, గోరకల్లు. కొండ జూటూరు, పాణ్యం, పిన్నాపురం గ్రామాలలో ఇండియా కూటమి అభ్యర్థి సిపిఎం పార్టీ పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ దేశాయ్, నంద్యాల ఎంపీ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.రాబోయే ఎన్నికల్లో బిజెపి, టిడిపి, జనసేన లేనిపోని మేనిఫెస్టోలను నెరవేర్చుతామని ప్రజలను మళ్లీ మోసం చేయడానికి వస్తున్నారని వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు టి రమేష్ కుమార్ నాగరాజు, రైతు సంఘం జిల్లా నాయకులు రాజశేఖర్ సుబ్బరాయుడు, రామచంద్రుడు ఎల్లయ్య, జిల్లా నాయకుడు సురేష్, ప్రసాద్, సుధాకర్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రతాప్, వెంకటాద్రి ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు నాగరాజు, ప్రజానాట్యమండలి బృందం సీఐటీయూ నాయకులు బాల వెంకట్ తదితరులు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగింది.

ఎన్ఆర్‌సీ, సీఏఏలతో ముస్లింలకు ఎలాంటి నష్టం లేదు : బైరెడ్డి శబరి

విశాలాంధ్ర – నంద్యాల : ఎన్ఆర్సీ, సీఏఏ చట్టాల వల్ల దేశంలోని ముస్లిం మైనార్టీ ప్రజలకు ఎలాంటి నష్టం లేదని, కేవలం ఇతర దేశాల నుంచి వచ్చిన వలసవాదులకు మాత్రమే ఎన్ఆర్సి, సిఎఎ చట్టం వర్తిస్తుందని టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి వివరించారు. నంద్యాల పట్టణం 4వ వార్డుకు చెందిన దాదాపు 300 కుటుంబాలు వైసిపిని వీడి జనసేన పార్టీలో టిడిపి జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్, శ్రావణ్, పబ్బతి రవిల ఆధ్వర్యంలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరి, టిడిపి జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, నంద్యాల టిడిపి అబ్జర్వర్ పోతురాజు రవికుమార్, టిడిపి సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి, ఇస్మాయిల్, మాజీ కౌన్సిలర్ రంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఉమ్మడి కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని, నంద్యాల పార్లమెంటు అభ్యర్థి బైరెడ్డి శబరి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఫరుక్ ను అత్యధిక మెజార్టీతో ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు అద్భుతంగా ఉన్నాయని, ప్రతి నిరుపేదకు లబ్ధి చేకూరుతుందని ఆమె పేర్కొన్నారు. జగన్ పాలన అంతా అరాచకమని ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆమె ఆరోపించారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని ఆయన హయాంలో రాష్ట్రం తిరిగి ముందుకు వెళ్లడం ఖాయమని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ లో మాట్లాడుతూ నంద్యాలలో శిల్పా కుటుంబ పాలనకు చరమ గీతం పాడుదామని జరిగిద్దం పాడుదామని పిలుపునిచ్చారు. అనంతరం వైకాపా సీనియర్ నాయకులు మాధవరావు, షేగు నాగేశ్వరరావు, దుర్గ, కిరణ్, సందీప్, నాగేష్, సురేష్ చౌదరి, నూకల శ్రావణ్, కేదార్, షబ్బీర్, అశోక్ చంటి, సుమన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

విశాలాంధ్ర – చాగలమర్రి : ఆళ్లగడ్డ అసెంబ్లీ స్థానానికి, నంద్యాల ఎంపీ స్థానాలకు ప్రజల భాగస్వామ్యంతో కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని భారతీయ కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్, ఆళ్లగడ్డ అసెంబ్లీ అభ్యర్థి బరుగొడ్ల హుస్సేన్ బాషలు స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ర్యాలీ నిర్వహించింది. కాంగ్రెస్ పార్టీ జెండాలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న దృశ్యాన్ని చూసి ప్రజలు ఆకర్షితులు కావడం విశేషం. సుదీర్ఘకాలం తర్వాత చాగలమర్రిలో కాంగ్రెస్ జెండాలు ప్రచారంలో భాగంగా రెపరెపలాడాయని పలువురు అభిప్రాయపడ్డారని ఎంపీ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్ భాషలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింట సౌభాగ్యమేనని, ఎనిమిది అంశాలతో కూడిన మానిఫెస్టో ప్రజా ఆకర్షితంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే 2 లక్షల రైతు రుణమాఫీ, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రూ.5 లక్షలతో గృహ నిర్మాణం, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, వృద్ధులకు వితంతువులకు రూ.4 వేలు, రూ. వేలు పింఛన్, ఉపాధి హామీ పథకం కూలీలకు రోజుకు రూ.400 కూలి, అధికారం చేపట్టిన మొదటి సంవత్సరంలోనే కేంద్రం నుండి 30 లక్షల ఉద్యోగాలు, రాష్ట్రం నుండి 2.25 లక్షల ఉద్యోగాలు, రైతు పెట్టుబడి మీద 50శాతం మద్దతు ధర కల్పించడంతో పాటు బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చే నల్ల చట్టాలు అన్ని రద్దు చేయడమే కాకుండా ప్రాజెక్టులు అన్నీ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు బలపరిచి గెలిపించాలని కోరారు. ఈ ర్యాలీలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు మాబు హుస్సేన్, గౌస్, బాష, సిరివెళ్ల మండలం కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పసుపల లక్ష్మీనరసింహుడు, సలీం, ఖాజా హుస్సేన్ తదితరులు ఉన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నాను గెలిపించండి ం వెంకటరమణ

విశాలాంధ్ర – నంద్యాల రూరల్: నంద్యాల పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన టీవీ రిమోట్ గుర్తుకు ఓటు వేసి నంద్యాల లోక్సభ అభ్యర్థిగా తనను గెలిపించాలని వెంకట రమణ కోరారు. నంద్యాల పార్లమెంటు పరిధిలో గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. మంగళవారం స్థానిక కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గగ్గెర వెంకటరమణ మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించి బడుగు బలహీన వర్గాల కోసం గత పది సంవత్సరాల నుండి ఉద్యమాలు నిర్వహిస్తునన్నారు. ప్రస్తుతము నంద్యాల పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. వెంకటరమణయ్య బనగానపల్లె మండలం పలుకూరు గ్రామానికి చెందిన సాధారణ పౌరుడు. బడుగుల అభివృద్ధి కోసం రాజ్యాధికారం కోసం ఎన్నికల్లో పోటీలో నిలబడ్డారు.రాజ్యాధికారం ఉంటే బడుగు బలహీనవర్గల ప్రజల సమస్యలను పరిష్కారం అవుతాయని ఉద్దేశంతో నంద్యాల పార్లమెంటు పరిధిలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్నానని తెలిపారు. అందువల్ల ప్రజలు నన్ను ఆదరించి అభిమానించి, టీవీ రిమోట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో మత్స్యకారుల సంఘం రాష్ట్ర నాయకులు సుబ్బయ్య, పుష్పలత రాజు తదితరులు పాల్గొన్నారు.

అరసం ఆధ్వర్యంలో శ్రీశ్రీ 114వ జయంతి సభ

విశాలాంధ్ర – నంద్యాల : నంద్యాల జిల్లా అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక భగత్ సింగ్ గ్రంథాలయంలో మహా కవి శ్రీశ్రీ 114వ జయంతి సభ అరసం జిల్లా అధ్యక్షులు ముర్తుజా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీ శ్రీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సమావేశంలో ప్రధాన వక్తలు అరసం జిల్లా అధ్యక్షులు ఎస్. ముర్తుజా, బి. శంకరయ్య, సీనియర్ పాత్రికేయులు మాదాల శ్రీనివాసులు మాట్లాడారు. శ్రీశ్రీ తన రచనల ద్వారా సమాజం లోని రుగ్మతలను ఎత్తి చూపుతూ మార్పు కోసం తన కలానికి పదును పెట్టారని అన్నారు. కార్మిక కర్షక సమస్యలనే కవితా వస్తువులుగా రచనలు సాగిస్తూ పరిష్కారం కోసం ఉద్యమించాలని మార్గ నిర్దేశం చేశారన్నారు. యువతకు స్ఫూర్తి కలిగిస్తూ సమాజ మార్పుకై ఉద్యమించాలని ప్రభోదించారన్నారు. నవసమాజ నిర్మాణం కోసం పరిశ్రమించాల్సిన భాధ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ రఫీ, మద్దిలేటి, మహబూబ్ బాష, కుపేంద్ర, ప్రసాద్ మాట్లాడుతూ మాట్లాడుతూ శ్రీశ్రీ సాహిత్య గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో సింహాద్రి రామ్మూర్తి, వెంకటరెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓటును హక్కును వినియోగించుకోండి

విశాలాంధ్ర–కోవెలకుంట్ల: మండల కేంద్రమైన కోవెలకుంట్ల పరిధిలోని రేవనూరు,పెద్ద కొప్పెర్ల, వల్లంపాడు గ్రామాల్లో మంగళవారం సిఐ జయచంద్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో గ్రామాల్లో వర్గ విభేదాలు, రాజకీయ కక్షలు లేకుండా ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలన్నారు. చిన్న చిన్న సమస్యలను పెంచుకొని కక్షలు పెట్టుకొని గొడవలకు పాల్పడకూడదని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలందరూ సమానంగా కలిసి మెలసి జీవించాలని సమస్యలు ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. అంతే కాకుండా గ్రామాల్లో బెల్ట్ షాపులు, నాటు సారా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్తులతో సీఐ జయచంద్ర మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటును హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు.సి ఐ తో పాటు రేవనూరు ఎస్సై రామ్మోహన్ రెడ్డి సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

టీడీపీలో డబుల్ జోష్

విశాలాంధ్ర – డోన్ఆ: టీడీపీ నాయకులు డబుల్ జోష్ పెరిగింది. సభను సక్సెస్ చేయ డంలో కోట్ల సఫలీకృతలయ్యారు. డోన్‌కి వచ్చిన అతి తక్కువ కాలంలోనే కోట్ల ఒక వైపు ప్రచారాలు నిర్వహిస్తూనే చంద్రబాబు పర్య టనను విజయవంతం చేశారు. డోన్ కు రావడంతో ఒక్కసారిగా టీడీపీ నేతల్లో, నాయ కుల్లో, కార్యకర్తలు, అభిమానుల్లో రెట్టింపు ఉత్సాహం నింపింది. చంద్రబాబు ప్రసంగం అందరిని అకట్టుకుంది. చంద్రబాబు ఒకవైపు జగన్, బుగ్గనను విమర్శిస్తూ కోట్లను పొగి డారు. పెద్ద కుటుంబం నుంచి కోట్ల వచ్చారని అందరూ ఆశీర్వాదించాలని కోరారు.

సమీకరించడంలో ధర్మవరం వర్గీయల్లో రెట్టింపు ఉత్సాహం : చంద్రబాబు పర్యటనతో ధర్మవరం సుబ్బారెడ్డి వర్గీయల్లో రెట్టింపు ఉత్సాహం నింపిందని చెప్పవచ్చు. చంద్రబాబు బహిరంగ సభలోనే సుబ్బారెడ్డి పార్టీ కోసం కష్టపడాడని, అయితే కొన్ని కారణాల వల్ల సుబ్బారెడ్డిని కాదని కోట్లకు టికెట్ ఇవ్వాల్సి వచ్చిందని చెప్పారు.సుబ్బారెడ్డికి న్యాయం చేస్తానని, కోట్లను సుబ్బారెడ్డి వర్గీయులు గెలిపుంచాలని, సుబ్బారెడ్డిని నేను చూసుకుంటానని హామీ ఇచ్చారు.ధర్మవరం పేరు చెప్పగానే సభ ఒక్కసారిగా కేకలు, ఇళలతో సభ దద్దరిలింది.దీంతో మంగళ వారం సుబ్బారెడ్డి వర్గీయులు అంత ఆయన ఇంటి దగ్గర ఆనందంగా కనిపించారు.

రామచంద్ర యాదవ్‌పై దాడి హేయమైన చర్య

విశాలాంధ్ర – వెలుగోడు : రామచంద్ర యాదవ్ పై హత్యాయత్నం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘము ఎస్.రఘు రాముడు యాదవ్ ప్రభుత్వ అధికారులను మంగళవారం ఓ ప్రకటన ద్వారా కోరారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛగా తిరిగే హక్కు, మాట్లాడే హక్కు ఉంన్నారు. పుంగనూరు నియోజకవర్గములో భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ అభ్యర్థిగా సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. అభ్యర్థిగా నియోజకవర్గ ములో ప్రతి గ్రామానికి వెళ్లి ప్రచారం చేసుకునే హక్కుంది. అది ప్రత్యర్థి గ్రామమైనా, మరే గ్రామమైనా ఈ గ్రామంలో ప్రచారం కొరకు రావద్దు అని అడ్డగించే హక్కు ఎవరికీ లేదన్నారు. రామచంద్ర యాదవ్ పెద్దారెడ్డి సొంత గ్రామానికి ప్రచారం కొరకు వెళితే పెద్ద రెడ్డి అనుచరులు రాళ్లతో దాడి చేయడం హెవమైన చర్య అన్నారు. ఈ దాడిలో 15 వాహనాలు ధ్వంసం కావడమే కాక , 15 మందికి గాయాలు అయ్యాయయని, పోలీస్ స్టేషన్ సమీపంలోనే ప్రచార వాహనాలకు నిప్పు పెట్టి కాల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రామచంద్ర యాదవ్‌పై హత్యాప్రయత్నం చేసిన పెద్దిరెడ్డి గుండాలపై కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

సూపర్ సిక్స్ పథకాలతోనే సంక్షేమం

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల: టిడిపి అధికారంలోకి రాగానే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలతోనే ప్రజాభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని బనగానపల్లి టీడీపీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి కోడలు బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తోళ్ళమడుగుగ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గళం కార్యక్రమంలోఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. టిడిపి అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలను ఆమె ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా బిసి క్షీరా రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటాయన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో బనగానపల్లి టిడిపి అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డిని, నంద్యాల లోక్సభ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

శిల్పా అంటే నమ్మకం...

విశాలాంధ్ర – వెలుగోడు : వెలుగోడు పట్టణంలో ద్వారక నగర్‌లోని 104, 106 బూతులో గడపగడపకు వెళ్లి మే 13న జరగబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి వేయించి ఎమ్మెల్యే శిల్పాను, ఎంపీగా పోచాను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని శిల్ప శ్వేతా రెడ్డి అన్నారు. జగనన్న పాలనలో ప్రతి ఒక్కరికి లబ్ధి జరిగిందని తెలియజేశారు. వైసీపీ ఎమ్మెల్యే తరుపున బలంకరి పద్మ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీలోకి 15 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర – శిరివెళ్ల : మండల పరిధిలోని గోవిందపల్లె గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి 15 కుటుంబాలు చేరినట్లు మండల టిడిపి కన్వీనర్‌కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.గోవిందపల్లేకు చెందిన జి. బాల నరసింహ రెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, సుభాష్, నక్క దుబాన్ వెంకటేశ్వర్లు, జయలక్ష్మి, కొత్తపల్లె రంగా రెడ్డి తో పాటు 15 కుటుంబాలు భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో వైసీపీ నుండి టీడీపీలో చేరగా ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి భూమ అఖిలప్రియ టిడిపి జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ జనసేన ఇంచార్జ్ ఇరియాల రాం పుల్లారెడ్డి గోవిందపల్లి కు చెందిన లక్ష్మి రెడ్డి శ్రీనివాసరెడ్డి నాగేశ్వర రెడ్డి ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి బుడ్డాను ఆదరించండి

విశాలాంధ్ర – ఆత్మకూరు టౌన్ఆ : పట్టణంలో శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం బుడ్డా శైలజమ్మ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతోంది. సోమవారం పట్టణంలో తోటగేరికి చెందిన రిటైర్డు తహశీల్దార్ పాణ్యం రామకృష్ణ శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి సతీమణి బుడ్డా శైలజమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వాలంటీర్ ఆంజనేయులు తదితరులు పార్టీలో చేరారు. వీరికి శైలజమ్మ టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

సూపర్ సిక్స్ పథకాలపై మహిళలకు వివరణ

విశాలాంధ్ర ఆత్మకు రూరల్: ఈరోజు 15 వార్డులో జరిగిన ఆత్మీయ సమావేశంలో బుడ్డ శైలజ పాల్గొనడం జరిగినది. ఈ సమావేశానికి మహిళలు మైనార్టీలు జనసేన నాయకులు పాల్గొనడం జరిగినది. ఈ సమావేశంలో బుడ్డ శైలజమ్మ తెలుగుదేశం పార్టీ సంబంధించి సూపర్ సిక్స్ పథకాలు గురించి మహిళలకు వివరించడం జరిగినది. ఈ పథకాల గురించి మహిళలు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 15వార్డు సభ్యులు జి హరినాథ్ గౌడ్, సోమశేఖర్ రెడ్డి' జి అరవింద్ గౌడ్, ముస్తఫా,యూసుఫ్, కరివేన శేఖర్ యాదవ్, నారాయణ 15 వార్డుకు రెండు భూతుల ఇంచార్జ్ టింబర్ డిపో వార్డు సభ్యులు జనసేన నాయకులు అరుణ్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 1, మే 2024

కష్టజీవుల పక్షాన నిలిచే అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర-పత్తికొండ: ఇండియా కూటమి బలపరుస్తున్న కష్టజీవుల అభ్యర్థి పి.రామచంద్రయ్యను గెలిపించాలని సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ ఓటర్లను కోరారు. మంగళవారం మండలంలోని చిన్న హుల్తి, మండగిరి ప్రాంతాలలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలను కలుసుకుని ఓట్లు అభ్యర్థించారు. అనంతరం చిన్నహుల్తి గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేసే రామ చంద్రయ్య కొడవలి గుర్తుకు, కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ కొత్తపల్లి, పందికోన శాఖా కార్యదర్శులు గిడ్డయ్య గౌడ్, జొహరాపురం కాశీ పాల్గొన్నారు.

సీపీఐ అభ్యర్థి రామచంద్రయ్యను గెలిపించుకుందాం

విశాలాంధ్ర-వెల్దుర్తి: ఇండియా కూటమి బలపరచిన పత్తికొండ సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి రామ చంద్రయ్యను గెలిపించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం, జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి మునెప్ప, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామ కృష్ణారెడ్డిలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల పరిధిలోని రామళ్లకోట, పుల గుమ్మి, బుక్కాపురం, రత్నపల్లె, బోయినపల్లె, వెల్దుర్తి పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలు ఎర్రజండాల రాకను చూసి ఆనందాన్ని వ్యక్తపరచి స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ బీజేపీని, దాని తొత్తులైన టీడీపీ, జనసేన పార్టీలను, పరోక్షంగా మద్దతిచ్చే వైసీపీ అభ్యర్థులను ఓడించాలన్నారు. మోడీ నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ దేశంలోని ఆర్థికపారిశ్రామిక రాజకీయ సామాజిక రంగాల అస్తిత్వాన్ని ప్రశ్నార్థకంగా మార్చిందని విమర్శించారు. బీజేపీతో తీవ్రప్రమాదం ఉందని ప్రజలు గుర్తించాలన్నారు. రాజకీయ లబ్ధికోసం బీజేపీ, కూటమి చెప్పే మాటలు నమ్మవద్దు అన్నారు. మహిళలపై, ముస్లిం, క్రైస్తవులపై మారణకాండను మర్చిపోలేమన్నారు.సీపీఐ అభ్యర్థి రామచంద్రయ్య కంకి కొడవలి, కర్నూలు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ గుర్తుపై ఓటు ముద్రవేసి గెలిపించాలన్నారు. మండల కార్యదర్శి కృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి రెహమాన్, వెల్దుర్తి మండల భవన నిర్మాణ కార్మి కులు రామాంజ నేయులు, చిన్నమాదులు, సత్యరాజు, రాజు పాల్గొన్నారు.

డ్యాన్స్ స్కూల్ ప్రారంభం

విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఎదురుగా జై హనుమాన్ డ్యాన్స్ స్కూల్‌ను మంగళ వారం అర్బన్ సీఐ మురళీమోహన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో సమయాన్ని వృధా చేయకుండా విద్యార్థులకు డ్యాన్స్ నేర్చుకోవడానికి మంచి అవకాశం అని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డ్యాన్స్ మాస్టర్‌గా డీ కంటేస్ట్ -16 ప్రోగ్రాంలో రన్నర్ గా నిలిచిన సురేష్ కుమార్ అని తెలిపారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కృష్ణయ్య, డ్యాన్స్ మాస్టర్ నరేంద్ర పాల్గొన్నారు.

పలు షెల్టర్లను సందర్శించిన న్యాయమూర్తి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్య దర్శి బి.లీలా వెంకట శేషాద్రి మంగళవారం కర్నూలు నందున్న అబ్జర్వే షన్ హెూమ్ ఫర్ బాయ్స్, వేదాస్ షెల్టర్ హెూం, వన్ స్టాప్ సెంటర్‌ను తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబంధించిన రిజిస్టర్‌లను పరిశీలించి అక్కడ ఉన్న ప్రజలకు, మహిళలకు, అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి చట్టంతో వివేదించబడిన బాలలకు సంబందించిన చట్టాలను, ఉచిత న్యాయ సహాయమును గురించి తెలియజేశారు. మహిళలకు, పిల్లలకు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. ఆయా సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

వర్షం కోసం కొరవమ్మకు ప్రతి ఇంటికో కుంభం

విశాలాంధ్ర-ఆదోని టౌన్: రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలంతా సుఖ సంతోషాలతో గడపాలని మంగళ వారం స్థానిక ఎరుకల కాలనిలో కొరవమ్మ దేవర సందర్భంగా ప్రతి ఇంటి నుండి ఒక మహిళ ఉపవాసంతో నిష్టతో కుంభాన్ని మోసి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం కుటుంబాల వారిగా వారి వారి మొక్కుబళ్ళ ప్రకారం మేకపోతులను, పొట్టేళ్లను బలిగా అర్పించారు. గత రెండు సంవత్సరాల కాలంగా రాష్ట్రంలో వర్షాలు సకాలంలో రాక కరువు కాటకాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు కురిపించి అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ప్రజలు మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎరుకల రవికుమార్, కౌన్సిలర్ బాండ్ ఈరన్న, అంకాల ఉరుకుందప్ప ,భీమ లింగ, రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ నగేష్ వీధి పెద్దలు, యువతీ ,యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రెండు లారీలను పట్టివేత

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ : ఒంగోలులోని బుధవారం నుంచి అక్రమంగా గ్రామ ఆక్స్ స్లాప్స్‌ను అక్రమంగా రవాణా చేస్తున్న రెండు లారీలను సోమవారం రాత్రి 11 గంటల సమయంలో సీజ్ చేయడం జరిగిందని జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ టి రాజశేఖర్ తెలిపారు. సీజ్ చేసిన లారీలను కర్నూలు బస్ డిపోలో ఉంచడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఈ తనిఖీలో విజిలెన్స్ ఏడి బైరాగి నాయుడు, రాయల్టీ ఇన్స్పెక్టర్ మురహరి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ సర్క్యూట్ ప్రమాద స్థలాన్ని సందర్శించిన మాజీ ఎంపీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నగరంలోని అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్ నందు సోమవారం నాడు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించి దెబ్బతిన్న డ్రెస్ సర్కిల్ రేమాండ్స్ షోరూం ప్రాంతాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఈరోజు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాద సంఘటన జరిగిన తీరును, జరిగిన నష్టాన్ని ఆయన షోరూం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే సకాలంలో అగ్నిమాపక సిబ్బంది రావడం వలన పెను ప్రమాదం తప్పిందని, లేదంటే భారీ నష్టం జరిగి ఉండేదని షాపుల నిర్వాహకులు రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్‌కు తెలిపారు. అగ్ని ప్రమాదాన్ని సకాలంలో గుర్తించి అగ్నిమాపక సిబ్బందికి వెంటనే సమాచారం ఇవ్వడం చాలా మంచిది అయిందని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రెస్ సర్కిల్ రేమండ్స్ షోరూమ్‌ల అధినేతలు గోపాల్ రెడ్డి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార రథాలను ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన అభ్యర్థి షేక్ జిలాని బాష కాంగ్రెస్ ప్రచార రథాలను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబు రావు జెండా ఊపి ప్రారంభించారు. బాబురావు మాట్లాడుతూ మోడీ పతనం ప్రారంభమైందన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, కర్నూలు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ జిలాని బాష, పీసీసీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, డీసీసీ గౌరవ అధ్యక్షులు ఉండవల్లి వెంకటన్న, కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతం త్నం, డీసీసీ ఉపాధ్యక్షులు బి బతుకన్న, ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ గుప్త, కార్యదర్శులు అబ్దుల్ హై, మీనిగ రవి, భీమా పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై పాటుపడే సీపీఐకి ఓటెయ్యండి

విశాలాంధ్ర - తుగ్గలి: పత్తికొండ నియోజకవర్గ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై పాటుపడే సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి పి.రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పత్తికొండ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కొరకు,రైతుల సంక్షేమం కోసం నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే ఇండియా కూటమి బలపరిచిన పత్తికొండ అసెంబ్లీ సిపిఐ అభ్యర్థి పి.రామచంద్రయ్య కొడవలి గుర్తుపై, కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ మండల కార్యదర్శి సుల్తాన్ ప్రజలను కోరారు. మంగళవారం సీపీఐ మండల కార్యదర్శి సుల్తాన్ బాష ఆధ్వర్యంలో మండల పరిధిలోని చెరువుతాండ, ఎర్రగుడి, కింది చెరువు తండా గ్రామాలలో ఉపాధి హామీ కార్మికులను కలుసుకొని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవులు శేఖర్, జిల్లా సమితి సభ్యులు వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు జీ శ్రీరాములు, కొండారెడ్డి, ఆదోని పట్టణ కార్యదర్శి సుదర్శన్, సోమన్న, కర్నూల్ నగర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆ ఎమ్మెల్యే ఎక్కడ..?

- ప్రచారంలో కానిరాని ఆ ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ ప్రచారంలో ఎక్కడా కానరావడం లేదనే వైసీపీ కార్యకర్తలే చర్చించు కుంటున్నారు. 2019 ఎన్నికలలో కోడుమూరు ఎమ్మెల్యేగా కర్నూలులో డెంటల్ డాక్టర్‌గా పనిచేస్తున్న జరదొడ్డి సుదాకర్ బరిలో నిలువగా, టీడీపీ మాజీ ఐఏఎస్ అధికారి రామారావును బరిలో దింపింది. ఈ ఎన్నికలలో సుదాకర్ ఎమ్మెల్యేగా విజయం సాధిం చారు. అయితే కోడుమూరు సమన్వయ కర్తగా జగన్ మోహన్‌రెడ్డి కుడా చైర్మెన్ కోట్ల హర్షవర్ధనరెడ్డిని నియమించింది. కోట్ల హర్ష అంతా తానై ఆ ఎన్నికలలో పనిచేసి సుదాకర్ విజయానికి కీలకపాత్ర పోషించారు. అయినే ఎన్నికలు అయిపోయిన అనతి కాలానికే కోట్ల హర్ష, ఎమ్మెల్యే సుదాకర్‌బాబుల మధ్య బేధాభిప్రాయాలు వచ్చాయి. నియోజకవర్గంలో వైసీపీ రెండు వర్గాలుగా చీలిపోయింది. ప్రభుత్వ కార్యక్రమాలు ఇరువర్గాలు పోటాపోటీన నిర్వహిం చడం జరిగింది. నియోజకవర్గంలో కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 2024 ఎన్నికలలో తిరిగి తనకే సీటు వస్తుందని సుదాకర్ ఆశించారు. కానీ అదిష్టానం మాత్రం కోట్ల హర్ష మద్దతు ఇచ్చిన ఆదిమూలపు సతీష్‌కు సీటు కేటాయించింది. సతీష్‌కు సీటు కేటాయించడం తీవ్ర మనస్తాపం చెందిన సుదాకర్ కొందరు పార్టీ నేతలు బుజ్జగించినా ఏమాత్రం పట్టించుకోకుండా ప్రచారానికి దూరంగా ఉన్నారు. ఇప్పటికే సుదాకర్ వర్గీయులతో చాలా మంది టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది. కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మురళీ కృష్ణ కాంగ్రెస్ నుండి పోటీ చేయడం, సిట్టింగ్ ఎమ్మెల్యే సుదాకర్ ఎన్నికల ప్రచారంలో కానరాక పోవడం పైకోడుమూరు నియోజకవర్గంలో బారీ చర్చ జరుగుతుంది. ఎన్నికలు సమీపిస్తుండ టంతో ఒక వైపు వైసీపీ నుండి కాంగ్రెస్‌లో చేరి బరిలో నిలిచిన మురళీకృష్ణ ఎన్ని ఓట్లు చీలుస్తారు, సిట్టింగ్ ఎమ్మెల్యే సుదాకర్ ఎవరి వైపు మొగ్గుచూపుతారనే దారిపై నియోజకవర్గంలో ఉత్కంట నెలకొంది.

తాగునీటి కష్టాలను తీర్చాలి : జనసేన

విశాలాంధ్ర - గోనెగండ్ల: ప్రజలు వేసవిలో ఎదుర్కొనే త్రాగునీటి సమస్యను పరిష్కరించడంలో దశాబ్దాల కాలం నుంచి నాయకులు రాజకీయ అస్త్రంగా వాడుకుంటూ ప్రజలను విస్మరిస్తూ ధైర్యంగా ఓట్లు అడుగు తున్నారే తప్ప ప్రజలు ఎదుర్కుంటున్న తాగునీటి కష్టాలను మాత్రం తీర్చడం లేదని జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజక వర్గ మీడియా ఇంఛార్జి గానిగ బాష, మండల నాయకులు మాలిక్ తెలిపారు, గోనెగండ్ల మండల పరిధిలోని కులుమాల గ్రామ ప్రజలు సోమవారం రోజు ఖాళీబిందెలతో ధర్నాలు చేశారని, అలాంటి గ్రామాలు ఎన్నో ఉన్నాయన్నారు. గోనెగండ్ల మెజర్ గ్రామ పంచాయితీలో ప్రజలు భగ భగ మండే ఎండలకు గొంతెండి పోతే కనీసం వారి ఇళ్లలో సమయానికి తాగునీరు లేక తీవ్ర కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి కష్టాలను పట్టించుకొనే నాథుడే కరువైపోయారని ఎన్నికల విధుల్లో వెళ్లిన అధికారులు ప్రభుత్వ కార్యాలయాల దగ్గర కనపడక ప్రజల కష్టాలను తీరుస్తారనీ నమ్మి ఎన్నుకున్న గ్రామస్థాయి నాయకులు కనపడక ఎవరి పనుల్లో వారు నిమగ్న మైపోతే ప్రజల కష్టాలు తీర్చేది ఎవరని ప్రశ్నించారు. ఇప్పటికైనా గోనెగండ్ల మేజర్ గ్రామ పంచాయితీతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొనే తాగునీటి సమస్యను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

2, 3 తేదీల్లో అసెంబ్లీ ఈవీఎం కమీషనింగ్

విశాలాంధ్ర -ఆదోని : మే 4, 5వ తేదీలలో కర్నూలు పార్లమెంటుకు ఈవిఎం కమీషనింగ్ సంబంధించి సెక్టరాల్ అధికారులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ నిర్వహించారు. మంగళవారం ఆర్ట్స్ కాలేజ్ సిల్వర్ జూబ్లీ హాల్‌నందు సెక్టరల్ అధికారులకు ఈవీఎం కమీషనింగ్ అవగాహన, శిక్షణ ఇచ్చారు. సబ్ కలెక్టర్ మాటాడుతూ 11 (నోటాతో కలిపి) మంది అభ్యర్థులు ఆదోని అసెంబ్లీ, కర్నూలు పార్లమెంటు స్థానాలకు స్థానానికి 19 మంది నోటాతో కలిపి 20 అభ్యర్థులు ఉండడం వల్ల రెండో బ్యాలెట్ యూనిట్ ఏర్పాటు చెయ్యడానికి ఈవీఎం కమీషనింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని సబ్ కలెక్టర్ ఆదోని ఎన్నికల అధికారి సెక్టరల్ అధికారులకు వివరించారు. మే 2, 3వ తేదీలలో ఆదోని అసెంబ్లీ కమీషనింగ్, 4, 5వ తేదీలలో కర్నూలు పార్లమెంటుకు కమీషనింగ్ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో తహసీల్దారు హసీనా సుల్తానా, డిఎల్‌పిఓ వీరభద్రప్ప, సెక్టరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్‌లు 4 రోజులలోపు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ఓటర్ స్లిప్ లను 4 రోజులలోపు పంపిణీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా జి.సృజన సంబంధిత అధికారులను టెలీ కాన్ఫరెన్స్ లో ఆదేశించారు. మంగళ వారం ఉదయం ఓటర్ స్లిప్ డిస్ట్రిబ్యూషన్, పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు, ఈవీఎమ్ కమిషనింగ్, పెన్షన్ పంపిణీ తదితర అంశాల పై రిటర్నింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ స్లిప్ లు ప్రింట్ అయి సంబంధిత అధికారుల వద్దకి ఈరోజు చేరిపోతాయని, వీటిని 4 రోజుల్లోపు పంపిణీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. ఓటర్ స్లిప్ లు ఇచ్చే సమయంలో ఏ పోలింగ్ కేంద్రంలో, ఏ సీక్వెన్స్ లో వారి ఓటు ఉందనే విషయాన్ని తెలియచేస్తే ఓటర్లకు గందరగోళం లేకుండా ఉంటుందని కలెక్టర్ సూచించారు. మే 1 వ తేదిన పిఓ, ఎపిఓ లకు శిక్షణ తరగతులను నిర్వహించాలన్నారు.పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు. కర్నూలు, పాణ్యం, ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజక వర్గాలకు పోస్టల్ బ్యాలెట్ లు ఎక్కువగా ఉన్నాయన్నారు.. కౌంటర్ లను ఏర్పాటుతో పాటు నోడల్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొనుటకు వచ్చే వారిని ఏ విధంగా గుర్తించాలి, బ్యాలెట్ ఏ విధంగా ఇవ్వాలి, పోలింగ్ అనంతరం వారిని ఏ విధంగా బయటికి పంపించాలనే డ్రై రన్స్ 2, 3 సార్లు చేసుకోవాలని సంబంధిత రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ పూర్తి అవుతుందని, సంబంధిత నియోజక వర్గాల అధికా రులు వాటిని తీసుకొని వెళ్ళడానికి క్లోజ్డ్ వెహికల్ తో పాటు సంబంధిత డిఎస్పీలతో మాట్లాడి ఎస్కార్ట్ వాహనాన్ని పంపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరికి పెన్షన్లు ఇంటి వద్దకు వెళ్లి ఇవ్వాలి, ఎవరికి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలి అనే వివరాల జాబితాలను పంపడం జరిగిందన్నారు. వాటిని సచివాలయాల్లో ప్రదర్శించా లన్నారు. సచివాలయం గ్రూప్స్ లో సందేశం పంపి లబ్దిదారులకు తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. 75 శాతంబ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని, 25 శాతం మందికి ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయాలన్నారు..

టీడీపీలో చేరిన రాముడు

విశాలాంధ్ర - చిప్పగిరి: మండల కేంద్రమైన చిప్పగిరి లో వైసీపీ నుండి టీడీపీలోకి చేరికలు జోరు అందుకోవడం వైసీపీకి షాక్ వెసీపీకి షాక్ తగిలినట్లు అయిందన్నారు. మంగళవారం ఆలూరు నియోజకవర్గం మండల కేంద్రమైన చిప్పగిరి మండల వైసీపీ యూత్ అధ్యక్షులు పోతురాజు రాముడు, పోతురాజు పురుషోత్తం తో 30 కుటుంబాలు వైసీపీ వీడి ఆలూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చిప్పగిరి మండలంలో టీడీపీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ పర్యటనలో భాగంగా టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా టీడీపీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ కు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్‌ఆర్‌సీపీ పార్టీలో సముచిత స్థానం కల్పించకపోవడం వల్లనే గత నాలుగు రోజుల క్రితం మండల వైసీపీ యూత్ అధ్యక్షులకు రాజీనామా చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు ఆశయాలు మెచ్చి టీడీపీలో చేనట్లు తెలి పారు.

ఎస్సై, ఏఆర్ ఎస్సైలకు సన్మానం

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ : సుదీర్ఘకాలం పోలీసు శాఖలో పని చేసిన పోలీసు సిబ్బంది పదవి విరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ అన్నారు. ఈ సంధర్భంగా మంగళవారం పదవి వీరమణ పొందిన వారిని ఆయన అభినందించారు. వారు అందించిన సేవలను జిల్లా ఎస్పీ కొనియాడారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ నాగబాబు, ఎఆర్ డిఎస్పీ నివాసరావు, ఆర్ ఐలు జావేద్, నారాయణ, సోమశేఖర్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు , పదవి విరమణ పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్

విశాలాంధ్ర - మంత్రాలయం: ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన మంత్రాలయంలో మతిస్థిమితం లేకుండా నది తీరంలో సంచరిస్తున్న ఓ వృద్ధ మహిళా లేవలేని పరిస్థితుల్లో పడివుంది. ఆ మహిలను కానిస్టేబుల్ రంగస్వామి ఆదోనిలో ఉన్న జీవన్ జ్యోతి ఆశ్రమంలో చేర్చి మానవతాన్ని చాటుకున్నాడు. అంతేకాకుండా ఆ కానిస్టేబుల్ మంత్రాలయంలో ఉన్న అనాధలకు, గుర్తుతెలియని మృత దేహాలకు అంత్యక్రియలకు అయ్యే ఖర్చును సైతం తానే భరిస్తూ అందరి మననలను పొందుతున్నాడు.

సమాజ హితం కోరేదే సాహిత్యం..

విశాలాంధ్ర-పత్తికొండ: సమాజ హితం కోరేదే సాహిత్యమని అభ్యుదయ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్య నారాయణ, డాక్టర్ లక్ష్మణస్వామిలు అన్నారు. మంగళవారం స్థానిక శాఖ గ్రంధాలయం లో కమలా కళా నికేతన్ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ సభ జరిగింది. కవి రచయిత సవ్వప్ప గారి ఈరన్న రచించిన మహాకవి శ్రీశ్రీ అంతరాత్మ పుస్తకాన్ని జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కాటం ప్రకాష్ ఆవిష్కరించారు. ముందుగా రిటైర్డ్ రెవెన్యూ అధికారి పద్మనాభ మూర్తి జ్యోతి ప్రజ్వలన చేయగా,తెలుగు ఉపాధ్యాయులు హెూసూరు వెంకటేష్ యాదవ్ పుస్తకాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంప్రదాయ సాహిత్యాన్ని మలుపు తిప్పిన కవి శ్రీశ్రీ అన్నారు. తనసాహిత్యంలో కష్టజీవుల కన్నీళ్లను, ఈతి బాధలను, వారి బతుకులను,వ్యధలను చిత్రీకరించారన్నారు. ఈరన్న రచించిన ఈ పుస్తకం 70 వ పుస్తకం అని, భవిష్యత్తులో 100 పుస్తకాలు రాసి మన జిల్లాకే వన్నె తెస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమలో పురోహితులు మురళీ, కృష్ణ, రంగన్న, లైబ్రేరియన్ రాంకుమార్, విశ్వనాథ్ రెడ్డి, నాగరత్నమ్మ పాల్గొన్నారు.

రాష్ట్రంలో వైసీపీని, దేశంలో బీజేపీని గద్దె దించుదాం

విశాలాంధ్ర-కోసిగి : దేశంలో బీజేపీని, రాష్ట్రంలో వైసీపీ పార్టీలను గద్దె దించాలని ఇండియా కూటమి కాంగ్రెస్ మంత్రాలయం అసెంబ్లీ అభ్యర్థి మురళి కృష్ణంరాజు దొర అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కోల్మన్ పేట, సజ్జల గూడెం , జంపాపురం, దేవరబెట్ట, ఐరనగల్లు, నేల కోసిగి, వందగల్లం, జుమ్మాలదిన్నె, గౌడ్ గల్ గ్రామాల్లో సీపీఐ, సీపీఎం నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరోసారి దేశంలో బిజెపి అధికారం వస్తే పూర్తిగా రాజ్యాంగం మాయమై, హిందూ రాజ్యంగా తయారై మతకల్లోహాలు సృష్టించి దేశాన్ని అల్లా కల్లోలం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వంలో దేశం పూర్తిగా వెనకబడిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఒక్క అవకాశం ఇవ్వడం వల్ల రాజధాని లేకుండా చేశాడని, మరో అవకాశం ఇస్తే రాష్ట్రం లేకుండా చేస్తాడన్నారు.వైసీపీ ప్రభుత్వంలో పథకాల పేరుతో ప్రజా సొమ్మును వృధా చేసి అప్పుల రాష్ట్రంగా తయారు చేశారన్నారు. మరోసారి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మరియు దేశ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించి ఆశీర్వదించాలన్నారు. రాష్ట్రమైనా, దేశమైనా అభివృద్ధి చెందాలంటే ఇండియా కూటమి అయిన కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. మీ అమూల్యమైన రెండు ఓట్లను హస్తం గుర్తుపై వేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలన్నారు.రెండు ఓట్లను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులైన ఎమ్మెల్యే అభ్యర్థి అయిన మురళి కృష్ణంరాజు దొరకు ఒకటి, ఎంపీ అభ్యర్థి అయిన రాం పుల్లయ్య యాదవ్ కు ఒక ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు గోపాల్, ఓంకార స్వామి, వీరేష్, రాజు, సిపిఎం నాయకులు రాముడు, తిక్కన్న, నాగేంద్ర, వీరేష్, కాంగ్రెస్ నాయకులు ఉల్లిగయ్య , తాయన్న తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా కృషి చేస్తా

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లు దాటితే రూ.4 వేలు పెన్షన్ ఇస్తామని కర్నూలు నియోజకవర్గ టీజీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని 16వ వార్డు పరిధిలోని స్వామిరెడ్డి నగర్లో ఆయన టిజి భరత్ భరోసా యాత్ర పేరుతో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. దివ్యాంగుల పింఛన్ 6 వేలకు పెంచుతున్నామని, 100 శాతం అంగవైకల్యం ఉంటే రూ. 15 వేలు అందిస్తామన్నారు. ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. ప్రతి పేద కుటుంబాన్ని సంపన్నులుగా మార్చేందుకు తమ టీడీపీ ప్రభుత్వంలో కృషి చేస్తామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఎక్కడా నీటి ఎద్దడి లేకుండా ప్రతి ఇంటికీ త్రాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కర్నూల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే స్థానికంగా కొత్త పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు తప్పకుండా కృషి చేస్తానని యువతకు భరోసా ఇచ్చారు. నిరుద్యోగ యువతకు ఉద్యో గావకాశాలు కల్పించేందుకు తాను ముందుంటానన్నారు. ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చి భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఇక అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే కర్నూల్లో తాను ఎమ్మెల్యేగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులకు ఇళ్లు, ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత తాను తీసుకుంటానని భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, సీనియర్ నేతలు రామాంజనేయులు, బాబ్జి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

20 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర–అవుకు: పట్టణంలోని ఏ బీసీ కాలనీకి చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరారు. పనిగానిపల్లి శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి సమక్షంలో ఒక పట్టణంలోని ఈ బీసీ కాలనీకి చెందిన 20 కుటుంబాలు వైసీపీలో చేరారు. అవుకు పట్టణం ఈ బీసీ కాలనీలో బనగానపల్లె వైసీపీ అభ్యర్థి కాటసాని రాంరెడ్డి గెలుపు కొరకు సతీమణి కాటసాని జయమ్మ గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ బీసీ కాలనీకి చెందిన 20 కుటుంబాలు టిడిపి పార్టీని విడి వైసీపీలో చేరారు. గోపు లక్ష్మి నరసమ్మ, సుబ్బలక్ష్మి, మంగలి రమాదేవి, లక్ష్మీదేవి, అబ్బోల అంజలి, హుస్సేన్ బి, చిన్న హుస్సేన్ బి, జయమ్మ, సామన్న గారి మాధవి, నాగరి లక్ష్మీదేవి, శివ, దేవ కుమారి, ఆదిలక్ష్మి, బాలకేశాలు, గగ్గెర గురమ్మ, లక్ష్మీదేవి, మాసూం ఈశ్వరమ్మ, చాకలి రామేశ్వరమ్మలకు వైఎస్ఆర్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాటసాని జయమ్మ మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై టీడీపీని విడి వైసీపీలోకి చేరడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు వాయునందన్ గౌడ్, అవుకు బలిజ సంఘం అధ్యక్షుడు కుసుకుంట్ల రామన్న, చిన్నంపల్లి కాటిరెడ్డి రామేశ్వర్ రెడ్డి, గుర్రాల రామాంజనేయులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలు ప్రజలకు ఆశీర్వాదాలు

విశాలాంధ్ర – నంద్యాల రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు రాష్ట్ర ప్రజలందరికీ ఆశీర్వాదాలుగా ఉన్నాయని ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాల మండలంలోని చాబోలి గ్రామంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం గ్రామస్తుల సమక్షంలో ఆర్భాటంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమ ప్రభుత్వంవైసీపీ ప్రభుత్వమేనన్నారు. ముఖ్యంగా పార్టీ అధ్యక్షుడు జనాన్ని గెలిపించేందుకు నవరత్నాలు ప్లస్ పథకాలతో వస్తున్నారని, ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డి కుమారుడు పోచ జనార్దన్ రెడ్డి కోరారు. మంగళవారం నంద్యాల మండల చాబోలు గ్రామం మరియు చాబోలు మెట్టలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ప్రజల వద్దకు వెళ్లి జగనన్న ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రానున్న కాలంలో నంద్యాల నియోజకవర్గంలో తాను చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభించనున్న వాటిని వివరించారు. గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనస్వాగతం పలికారు. జగనన్న జనాన్ని మరోసారి గెలిపించేందుకు మరింత అభివృద్ధి, సంక్షేమం అందించేందకు మీ ముందుకు నవరత్నాలు ప్లస్ పథకాలను మేనిఫెస్టోలో పొందు పరిచారని తెలిపారు. పేదల నాయకుడు, సంక్షేమ సారథి జగనన్నను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని నంద్యాలలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పోచా బ్రహ్మానందరెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. 2019లో ప్రజలకు ఇచ్చిన హామీలను 99శాతం నెరవేర్చారని, ఈ 2024 ఎన్నికల్లో గతంలో అమలు చేసిన నవరత్నాల పథకాలను మరింత పెంచుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు చేసేం దుకు రూపొందించిన సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా కొంత కాలం సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ మళ్లీ మళ్లీ సూపర్ టెన్ అంటూ ప్రజల వద్దకు వెళ్లి సూపర్ 20 ద్వారా షామియానా ముసుగు వేస్తారని ఆయన విమర్శించారు. నేడు ప్రకటించిన టీడీపీ మేనిఫెస్టోలో ఆచరణకు సాధ్యం కాని వాటిని 0 ప్రజలకు వివరిస్తూ మరోమారు మోసానికి తెరలే పారని, ప్రజలు టీడీపీ చంద్రబాబు బూటకపు మాటలను గ్రహించాలని కోరారు. నమ్మకం, విశ్వస నీయత, నిబద్ధత, ధైర్యం ఉన్న ఒకే ఒక్కడు జగనన్నకు అందరు అండగా నిలవాలని జనాన్ని గెలిపించుకొనేందుకు చేస్తున్న యుద్ధంలో విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని పిలుపు నిచ్చారు. నంద్యాల నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం, సేవా కార్యక్రమాల గురించి వివరించారు. మేనెల 13వ తేది వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మ నందరెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. చెన్నయ్య, సర్పంచ్ కడియం మౌనిక తిమోతి, నాగా నందిరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, మదర్ సా, పాలమాబు, తిమోతి, బాల ఉషేని, వేణు గోపాల్ రెడ్డి, మధుగోపాల్ రెడ్డి, విశాల్ రెడ్డి, మహేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పార్టీలకు దడపుట్టిస్తున్న గోకుల కృష్ణారెడ్డి

విశాలాంధ్ర – నంద్యాల రూరల్: రోజురోజుకు ప్రచారంలో ముందుకు సాగుతూ ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థన గోకుల కృష్ణారెడ్డి వైసీపీ, టీడీపీ అభ్యర్థులకు దడపుట్టిస్తున్నారు. ఉదయం 6 గంటల నుంచి నంద్యాల నియోజకవర్గ పరిధిలో గ్రామాలతోపాటు పట్టణంలో వాడవాడలో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపించండి, అభివృద్ధి చేస్తామని ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం స్థానిక కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం చేయలేనటువంటి కార్యక్రమాలను గతంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అడ్డుపెట్టుకొని ఎంతోమంది నాయకులు రాజశేఖర్ రెడ్డి దేవుడు, తమ తండ్రి అని చెప్పుకుంటూ ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటుగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజలందరూ పెద్ద స్థాయిలో ఉంటారని వారు అన్నారు. ఎప్పటికైనా టీడీపీ, వైసీపీలను ప్రజలు నమ్మకూడదని ఆయన తెలిపారు. ఈ పార్టీలు అభివృద్ధి చేసి ఉంటే వందేళ్ల చరిత్ర ఉన్న నంద్యాల మున్సిపాలిటీ ఈనాటికి అభివృద్ధి చెందకపోవడం ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన నంద్యాల మున్సిపాలిటీ అడ్డుపెట్టుకొని ప్రస్తుత అధికారంలో ఉన్న నాయకులు నంద్యాల పట్టణం సింగపూర్‌లా ఉందని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్రాన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

హోలేబీడు గ్రామంలో ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర –ఆలూరు : ఈరోజు ఆలూరు మండలం హెూలేబీడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆలూరు టీడీపీ మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి హెూలేబీడు గ్రామ ప్రజలు వైకుంఠం జ్యోతికి గణ స్వాగతం పలికారు. మండుటెండలో హెూలెబీడు గ్రామంలో ఇంటింటి ప్రచారంలో నిర్వహించి గ్రామ ప్రజలకు టీడీపీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరిస్తూ గ్రామ ప్రజల సమస్యలు వింటూ ఆలూరులో టీడీపీ గెలుపునకు వైకుంఠం జ్యోతి కృషి చేస్తున్నారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ గ్రామ ప్రజల్లో నాయకుల్లో ఉత్సాహం నింపుతూ ముందుకు సాగారు హెూలేబీడు గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వైకుంఠం అభిమానులు సైకిల్ గుర్తుకి ఓటు వేసి వేయించి ఆలూరు టీడీపీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ నీ అత్యధిక మెజారిటీ గెలిపించాలని అభ్యర్థించారు.

చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిక

విశాలాంధ్ర – నందికొట్కూరు : నందికొట్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ మొల్ల రబ్బాని, కౌన్సిలర్ మొల్ల జాకీర్ హుస్సేన్‌లు కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం రాత్రి నందికొట్కూరులో నిర్వహించిన ప్రజాగళం చంద్రబాబు పర్యటనలో చంద్రబాబు సమక్షంలో వైసీపీని వీడి టిడిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ సీఎం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఉమ్మడి జిల్లాల్లో బలమైన ముస్లిం మైనార్టీ నేత, నియోజవర్గంలో ప్రజాదరణ కలిగిన ముస్లిం మైనార్టీ నేత హాజీ మాబ్ సాహెబ్ మరియు ఆయన కుమారులు వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని. కౌన్సిలర్ జాకీర్ జాకీర్ హుస్సేన్ లకు టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మంద్రా శివానందరెడ్డిల సమక్షంలో వారికి పార్టీ కండువాలు కప్పి టిడిపి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం తాటిపాడు హాల్ హాజీ మహేబూబ్ సాహెబ్ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ను టోపీ, శాలువతో ఘనంగా సన్మానించారు.

కృష్ణాపురంలో వైసీపీ విస్తృత ప్రచారం..

విశాలాంధ్ర – కోడుమూరు : మండలంలోని కృష్ణాపురం గ్రామంలో వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి,ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌లు ప్రజలను అభ్యర్థించారు. మంగళవారం సాయంత్రం కృష్ణాపురం గ్రామానికి విచ్చేసిన కుడా చైర్మన్ శ్రీ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి,కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌లకు వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు ,గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు బళ్లారి రహదారిలోని కృష్ణాపురం బస్సు స్టేజి వద్ద నుంచి పూల వర్షం కురిపిస్తూ భారీ ఊరేగింపుగా గ్రామానికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కోట్ల హర్ష ఆదిమూలపు సతీష్ లు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందని,కులాలు,మతాలు చూడకుండా పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించారని, ఇంటి గడప వద్దకే పెన్షన్ డబ్బులు అందించి వృద్ధులు, వింతంతువులకు, దివ్యాంగులకు అండగా ఉన్నామన్నారు. చంద్రబాబు,కూటమి నాయ కులకు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు.చంద్రబాబు ఎన్ని కుట్రలు పన్నిన ప్రజల గుండెల్లో జగనన్న ఉన్నాడని,మళ్ళీ రానున్నది జగన్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. జగనన్న ప్రభుత్వంలో పల్లెలు పట్టణాలు అభివృద్ధి చెంది ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగిందన్నారు. నియోజక వర్గంలో పేద వారందరికీ విద్య,వైద్యం అందేలా చూస్తామన్నారు. నియోజకవర్గంలో సాగునీరు,తాగు నీరు, రోడ్ల ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. కోడుమూరు గడ్డ ఎప్పటికి వైసిపి అడ్డ అని స్పష్టం చేశారు. ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ పల్లెలో ఎవరికైనా ఆరోగ్యం విషయంలో ఎలాంటి అవసరం ఉన్నా, హాస్పిటల్ కోసం తనని సంప్రదించవచ్చని, ప్రతి ఇంటికి తానే డాక్టర్ అయి వైద్యాన్ని అందిస్తానన్నారు. వైసిపి ఎంపీగా బివై రామయ్య, ఎమ్మెల్యేగా ఆదిమూలపు సతీష్ లకు ఓట్ల వేసి గెలిపించి, జగనన్నకు కానుకగా అందించాలని ప్రజలను కోరారు. జడ్పిటిసి రఘునాథరెడ్డి,సొసైటీ కన్వీనర్ కృష్ణారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రమేష్ నాయుడు, ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ ఈశ్వరరెడ్డి,వైస్ ఎంపీపీ విజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతే టీడీపీ లక్ష్యం : వీరభద్ర గౌడ్

విశాలాంధ్ర – చిప్పగిరి: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సార్వత్రిక ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించడం జరిగిందని ఆలూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్ అన్నారు. మంగళవారం ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలంలో మండల కన్వీనర్ రాయచూర్ షేక్షావలి ఆధ్వర్యంలో పర్యటించారు. మండల కేంద్రమైన చిప్పగిరి తో పాటు మండల పరిధిలోని బంటన హాల్, బెల్డోన, కుందన్ గుర్తి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన చిప్పగిరి లో ఆలూరు టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గానికి ఒక్కసారి శాసనసభ్యుడిగా అవకాశం ఇస్తే నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి కష్టాలు తలెత్తకుండా చూసుకునే బాధ్యత నాది అన్నారు.రైతుల కొరకు హంద్రీనీవా నుండి ఆలూరు బ్రాంచ్ కెనాల్ కు అధికారికంగా తూము ఏర్పాటు చేస్తామన్నారు. కనుక ఆలూరు టీడీపీ అభ్యర్థి వీరభద్ర గౌడ్, కర్నూల్ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు లను మీ ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి మాజీ జడ్పిటిసి సభ్యులు ఏరూరు మీనాక్షి నాయుడు, చిప్పగిరి ఎంపీటీసీ సభ్యులు ఎల్లంకి రజిని, రామదుర్గం తిమ్మయ్య, పోతురాజు రాముడు, బటన్ హాల్ సర్పంచ్ సుశీలమ్మ తనయుడు సురేష్, కుందన గుర్తి సర్పంచ్ పురుషోత్తం, గుమ్మనూరు అంపయ్య, రవి కుమార్ యాదవ్, సన్నప్ప, వన్నాల ఆంజనేయులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలోకి చేరికల ఊపు

విశాలాంధ్ర – ఎమ్మిగనూరు : వైఎస్సార్సిపిలోకి చేరికల ఊపు జోరందుకుంది. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ పలువురు అభిమానులు, నేతలు వైఎస్సార్సిపిలో చేరుతున్నారు. ఇందులో భాగంగానే ఎమ్మిగనూరు నుండి వందల సంఖ్యలో టిడిపి పార్టీ నుండి వైఎస్సార్సిపిలోకి చేరడం జరిగింది. ఎమ్మిగనూరు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠ, వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ సమక్షంలో టిడిపి నుండి వైసిపిలోకి భారీగా చేరికలు జరిగాయి. ఇందులో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలోని 33వ వార్డుకు చెందిన టిడిపి మహిళా కార్యకర్తలు, యువకులు దాదాపు 150 మంది వార్డు ఇంచార్జీ వడ్డె వీరేష్ అధ్వర్యంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో 33 వ వార్డు చెందిన ఎరుకల వీరేష్, బోయ విజయ్, గొల్ల రంగన్న, మహబూబ్, బోయ అంజినేయులు, ఆశోక్, గౌడ్, బోయ నాగరాజు లతో పాటు మరో కొంతమంది వైసిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసిపిలో చేరడం జరిగిందన్నారు. వీరికి బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠ, వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ లు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని తెలిపారు. తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైస్ జగన్ మెహన్ రెడ్డిని చూడాలని కోరారు. వైసిపి అధికారంలోకి వస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. పేదల ప్రజలకు సంక్షేమ పథకాలు అందచేయడం ఒక్క వైసిపికే సాధ్యమన్నారు. కావున ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

సంక్షేమ పథకాలే తిరిగి గెలిపిస్తాయి

విశాలాంధ్ర – చాగలమర్రి : ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే తిరిగి వైసీపీని గెలిపిస్తాయని వైసీపీ నియోజకవర్గ నాయకులు సిద్ధార్థరెడ్డి తెలిపారు. ఆయన మండలంలోని జ్ఞానాపురం, చిన్నవంగలి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ టిడిపి మాటలు నమ్మి సంక్షేమాన్ని, అభివృద్ధిని దూరం చేసుకోవద్దని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైసిపి నియోజక వర్గ అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డిని, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మనందారెడ్డి లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి వీరభద్రుడు,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు దస్తగిరి,సర్పంచు మౌళిభాష,లక్ష్మీదేవి,ఎంపీటీసి లక్ష్మిరెడ్డి,జేసిఎస్ మండల కన్వీనర్ వెంకటరామిరెడ్డి, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్రెడ్డి, చిన్నలక్ష్మిరెడ్డి, రామక్రిష్టారెడ్డి, సర్పంచ్ బంగారు షరీఫ్, గోవిందయ్య, రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జన సునామీగా మారిన 42వ వార్డు

విశాలాంధ్ర – నంద్యాల : నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 42వ వార్డులో కౌన్సిలర్ శిరీష, వార్డు ఇంచార్జ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రజలకు మరింత మంచి చేకూరే విధంగా ప్రవేశపెట్టారని, ప్రజలందరూ మంచి చేసే వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో చూసి తెలుగుదేశం నాయకులకు భయం మొదలైందని, సూపర్ సిక్స్ పథకాలు మార్చేసే పనిలో ఉన్నారన్నారు. ఇంతవరకు చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఒక్కటి అమలు చేయలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి మాట ఇస్తే మడమతిప్పడని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే ఆయన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మీదేవి, కుమ్మరి రాముడు, తిరుపాలు, కోటి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మూకుమ్మడిగా రాజీనామా ..

విశాలాంధ్ర –ఉయ్యాలవాడ: మండలంలోని సుద్దమల్ల గ్రామంలో 9 మంది వలంటీర్లు మంగళవారం మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. లక్ష్మీకాంత్ గౌడ్, రవీంద్ర గౌడ్, ఓబులేసు, సుమతి, రేణుక, నాగ మోహన్ రెడ్డి, అనూష, గురప్ప, దస్తగిరిలు తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి మదన గోపాల్ రెడ్డికి అందజేశారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరిన పలు కుటుంబాలు

విశాలాంధ్ర– బనగానపల్లె : స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలో అవుకు మండలం మంగంపేట మాజీ ఉపసర్పంచ్ చిన్న గంగన్న, లక్ష్మి రెడ్డి, నాగి రెడ్డి, పెద్ద నాగి రెడ్డి, కృష్ణ రెడ్డి, కిట్టుడు, సుధాకర్, అంకాల్, బోయరాజు, రామకృష్ణ, లక్ష్మయ్య, బాల కృష్ణ తదితర 15 కుటుంబాలు ఐవీ పకీరరా రెడ్డి ఆధ్వర్యంలో అవుకు మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు చాకలి పెద్దయ్య, చాకలి వీరభద్రుడు, చాకలి హుస్సేన్, చాకలి పెద్దిరాజు, బోయ పెద్దిరాజు, బోయ సురేంద్ర, బోయ కంబగిరి, సలీం, డ్రైవర్ భాషా , సురేష్, కిరణ్, తదితర 15 కుటుంబాలు బనగానపల్లె టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. అనంతరం బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. అందరం కష్టపడి తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. సాయంత్రం పసుపుల, పాతపాడు , మీరాపురం, యాగంటి పల్లె గ్రామపంచాయతీ నందు ప్రజా గళం కార్యక్రమంలో పాల్గొన్న సూపర్ 6 పథకాల గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో నియోజకవర్గంలో అత్యధిక థియేటర్లలో మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాతపాడు సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు భూషణ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణ నాయక్, యాగంటి పల్లె ఉప సర్పంచ్ బండి మౌలిశ్వర్ రెడ్డి, పాతపాడు సంకేశ్వర్ రెడ్డి, మీరాపురం నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర – కర్నూలు హాస్పిటల్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాగ్నొస్టిక్ బ్లాక్‌లో డెక్సా స్కాన్ మెషీన్, పునరుద్ధరించిన ఏఎంసీ వార్డు, గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో ఏర్పాటు చేసిన ఎండోస్కోపీలు, అల్ట్రా సౌండ్ పరికరాలను ప్రారంభించిన అనంతరం వివిధ విభాగాల హెచ్ఓడిలతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యాధునిక పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా వైద్యులు కూడా ఈ అత్యాధునిక వైద్య పరికరాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని జిల్లా కలెక్టర్ వివిధ విభాగాల హెచ్ఓడిలకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వి.వెంకటరంగారెడ్డి మాట్లాడుతూ జిల్లా కొనుగోలు కమిటీ ద్వారా రాష్ట్రంలోనే మొట్ట మొదటి డెక్సా స్కాన్ యంత్రాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా బోన్ మినరల్ డెన్సిటీ క్యాల్షియం, టోటల్ బాడీ ఫాట్ పర్సంటేజ్ లాంటివి కాలిక్యులేషన్, పోస్ట్ మెనోపాసల్ విమెన్లకు మరియు చాలామంది ఆర్థోపెడిక్స్ పేషెంట్స్‌కు, ఎండోక్రినాలజీ పేషెంట్స్ క్యాల్షియం లెవెల్స్ కనుక్కోవడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఏఎంసి వార్డులో 13 ఎయిర్ కండిషనర్లు, నూతన కర్టెన్లు, మూడు వెంటిలేటర్లు, ఆరు సెక్షన్ ఆపరేటర్స్ మిషన్లతో ఏఎంసిని ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా ప్రాణాపాయ పరిస్థితిలో పాముకాటుకు గురైన వారు, పురుగుమందు తాగిన వారు మరియు వివిధ మెడికల్ కండిషన్స్ తో అడ్మిట్ అయి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి వెంటిలేటర్ మీద సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు. గ్యాస్ట్రోస్కోపు, కొల నాస్కోపు, ఈఆర్ సిస్కోపు మరియు రెండు స్కానింగ్ మిషన్లు కూడా గ్యాస్ట్రిక్ మరియు నెఫ్రాలజీ డిపార్ట్మెంట్ లలో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఆ సుపత్రికి అత్యాధునిక వైద్య పరికరాలు అందజేసిన జిల్లా కలెక్టర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.వి.వెంకటరంగారెడ్డి, డిప్యూటీ సూపరిం టెండెంట్ డా.ప్రభాకర్ రెడ్డి, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, వైస్ ప్రిన్సిపాల్ డా.హరిచరన్, సిఎస్ఆర్ ఎంవో డా.వెంకటేశ్వరరావు, డిప్యూటీ సిఎస్ఆర్ఎమ్ఓ డా.హేమానలిని, ఆర్ఎంఓ డా.వెంకట రమణ, హెచ్వోడిలు డా.శ్రీని వాసులు, డా.మోహన్ రెడ్డి, డా.రాధా రాణి, డా.సీతా రామయ్య, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నాగరాజన్, డా.కిరణ్ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎందరో ముఖ్యమంత్రులకు వేదికైన కళ్యాణ మండపం

విశాలాంధ్ర– హెూళగంద : సిద్దేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా కళ్యాణ మంటపంలో నర్తకిలు నృత్యాలు చేసేవారు . పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగేవని ప్రజలు తెలిపారు. దాదాపు నాలుగు వందల ఏళ్ల నాటి రాతి కట్టడంతో నిర్మించిన కళ్యాణమంటపం నేటికి చెక్కుచెదరకుండా ఉంది. ప్రస్తుతం సిద్దేశ్వర స్వామి ఉత్సవాలు, అమావాస్య రోజున, శ్రావణమాసం, కార్తీక మాసంలో స్వామివారి పల్లకిని కళ్యాణ మంటపంలో భక్తులు కూర్చోబెట్టి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. గతంలో ఎలాంటి ఆలన పాలన లేని కళ్యాణ మండపం రాజకీయ నాయకులకు వేదికగా మారింది .ఎన్నికల్లో ఎలాంటి సభలు సమావేశాలు, వేదికలు చేయడానికి సరైన వసతులు లేక రాజకీయ నాయకుల ఉద్దండులు కళ్యాణమంటపంపైనే ప్రసంగించేవారు. ఎంతో ఎత్తుగా ఉన్న కళ్యాణం మంటపంపై ఎక్కి మాజీ ముఖ్యమంత్రి కోట విజయభాస్కర్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు, జలగం వెంగళరావు, కేంద్ర మంత్రులు రేణుకా చౌదరి, కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మసాలా ఈరన్న, మూలింటి మారెప్ప భూమా నాగిరెడ్డిలు ఉపన్యాసించారు ప్రజలు రాజకీయ నాయకులు కళ్యాణ మండపంపై ఎలాంటి మైకు లేకుండా ఉపన్యాసాన్ని అదరగొట్టేవారు. గ్రామాభివృద్ధి తో పాటు తాము చేసిన సేవలను రాజకీయ నాయకులు ఉపన్యాసంలో తెలిపేవారు. ఎంతో ఎత్తుగా ఉన్న కల్యాణ మండపం సీసీ రోడ్ల నిర్మాణం వల్ల పూడుకుపోయింది. కళ్యాణమండపం మందుబాబులు, మతిస్థిమితులేని వారు, అనాధలు ఆశ్రయించడం వల్ల భక్తులు కళ్యాణ మంటపానికి చందాలు పోగు చేసుకుని చుట్టూ ఇనుప కంచెను ఏర్పాటు చేసి సిద్దేశ్వర చిత్రపటానికి రోజు పూజలు చేస్తున్నారు.